వినియోగం

1. 1, 2, 3.....వంటి సంఖ్యలను ఏమంటారు?

జ. కార్డినల్ సంఖ్యలు

2. కార్డినల్ సంఖ్యా పద్ధతి ద్వారా ప్రయోజన విశ్లేషణ చేసినవారు?

జ. ఆల్ఫ్రెడ్ మార్షల్

3. ప్రయోజనాన్ని కొలవడానికి ఏ ఊహాత్మక కొలమానాన్ని ఉపయోగించారు?

జ. యుటిల్స్

4. ఏ ప్రయోజనం ప్రకారం వస్తువుల నుంచి పొందగలిగే ప్రయోజనాన్ని కొలవచ్చు/పోల్చవచ్చు?

జ. కార్డినల్ ప్రయోజనం

5. ఆర్డినల్ సంఖ్యలకు ఉదాహరణ?

జ. 1వ, 2వ, 3వ

6. ఆర్డినల్ ప్రయోజన విశ్లేషణ చేసినవారు?

జ. J.R. హిక్స్, RGD ఆవెన్

7. ప్రయోజనాన్ని పోల్చగలం కాని కొలవలేమని తెలిపే విశ్లేషణ ప్రమేయం?

జ. ఆర్డినల్ విశ్లేషణ

8. క్షీణోపాంత ప్రయోజన సూత్రాన్ని ప్రతిపాదించినవారు?

జ. హెచ్ హెచ్ గాసెన్

9. హెచ్ హెచ్ గాసెన్ ఏ సంవత్సరంలో క్షీణోపాంత ప్రయోజన సూత్రాన్ని ప్రతిపాదించాడు?

జ. 1854

10. క్షీణోపాంత ప్రయోజన సూత్రం గాసెన్ ప్రథమ సూత్రంగా పేర్కొన్నవారు?

జ. డబ్ల్యూ. ఎస్. జీవన్స్

11. 1890లో క్షీణోపాంత ప్రయోజన సూత్రం అభివృద్ధి చేసింది?

జ. మార్షల్

12. వస్తురాశి పరిమాణానికి, తృప్తి లేదా ప్రయోజనానికి మధ్య సంబంధాన్ని వివరించే సూత్రం?

జ. క్షీణోపాంత ప్రయోజన సూత్రం

13. క్షీణోపాంత ప్రయోజన సూత్రం దేనిమీద ఆధారపడి ఉంటుంది?

జ. మానవుడి దైనందిన జీవితం

14. క్షీణోపాంత ప్రయోజన సూత్రం ఏ ప్రయోజన విశ్లేషణపై ఆధారపడి ఉంటుంది?

జ. కార్డినల్ ప్రయోజన విశ్లేషణ

15. ఓ వ్యక్తి తన వద్దనున్న వస్తురాశిని పెంచుతూ పోతే అదనంగా చేర్చిన యూనిట్ల నుంచి లభించే అదనపు ప్రయోజనం క్రమంగా క్షీణిస్తుందని నిర్వచించింది?

జ. మార్షల్

16. మొత్తం ప్రయోజనం తగ్గుతున్న రేటులో పెరిగినప్పుడు ఏ ప్రయోజనం తగ్గుతుంది?

జ. ఉపాంత ప్రయోజనం

17. మొత్తం ప్రయోజనం గరిష్టమైనప్పుడు ఉపాంత ప్రయోజనం ?

జ. శూన్యమవుతుంది

18. మొత్తం ప్రయోజనం తగ్గితే ఉపాంత ప్రయోజనం ?

జ. రుణాత్మకమవుతుంది

19. క్షీణోపాంత ప్రయోజన సూత్రం ఏ వస్తువుల విషయంలో వర్తించదు?

జ. మన్నిక కలిగిన వస్తువులు

20. ఏ వస్తువుల విషయంలో ఓ కోరికను తృప్తిపరచడానికి రెండు లేదా అంతకంటే ఎక్కువ వస్తువులు అవసరమవుతాయి?

జ. పూరక వస్తువులు

21. వినియోగదారుని అలవాట్లు, ప్రాధాన్యతలు మారినట్లయితే వర్తించని సూత్రం?

జ. క్షీణోపాంత ప్రయోజన సూత్రం


22. వస్తువులను చిన్నయూనిట్లుగా విభజించడానికి వీలులేని వస్తువుల విషయంలో వర్తించని సూత్రం?

జ. క్షీణోపాంత ప్రయోజన సూత్రం

23. ఆపిల్ పండ్ల సంఖ్య 2గా ఉన్నప్పుడు ఉపాంత ప్రయోజనం 15 అయితే మొత్తం ప్రయోజనం?

జ. 35

24. కింది రేఖాపటం ఏ సూత్రం గురించి తెలుపుతుంది?



జ. క్షీణోపాంత ప్రయోజన సూత్రం

25. ఉపాంత ప్రయోజన సూత్రం MUn = TUn - TUn -1 దీనిలో n అంటే?

జ. యూనిట్ ఉపాంత ప్రయోజనం

26. ఏ విషయాల్లో క్షీణోపాంత ప్రయోజన సూత్రం ప్రాధాన్యత కలిగి ఉంది?

జ. ట్యాక్స్, ఆదాయాన్ని డిస్ట్రిబ్యూట్ చేయడం

27. వినియోగ దారుని సమతౌల్యాన్ని వివరించే సూత్రమే?

జ. సమోపాంత ప్రయోజన సూత్రం

28. సమోపాత ప్రయోజన సూత్రంను ప్రతిపాదించింది?

జ. హెచ్ హెచ్ గాసెన్

29. హెచ్ హెచ్ గాసెన్ ద్వితీయ సూత్రం సమోపాంత ప్రయోజన సూత్రం అని పేర్కొన్నవారు?

జ. జీవాన్స్

30. సమోపాంత ప్రయోజన సూత్రం అభివృద్ధి పరిచింది?

జ. మార్షల్

31. ఓ వ్యక్తి దగ్గర ఉన్న వస్తువుకు అనేక ఉపయోగాలున్నప్పుడు అతడు ప్రతి ఉపయోగం నుంచి వచ్చే ఉపాంత ప్రయోజనం సమానంగా ఉండేటట్లు ఆ వస్తువును వినియోగిస్తాడని నిర్వచించింది?

జ. మార్షల్

32. ఉపాంత ప్రయోజనాలు సమానమైనప్పుడు మొత్తం ప్రయోజనం ఎలా ఉంటుంది?

జ. గరిష్టం

33. మొత్తం ప్రయోజనం గరిష్టంగా ఉన్నప్పుడు వినియోగదారుడు ఏ స్థితిలో ఉంటాడు?

జ. సమతౌల్య స్థితి

34. సమోపాంత ప్రయోజన సూత్రంను H.H. గాసెన్ ఏ సంవత్సరంలో ప్రతిపాదించాడు?

జ. 1854

35. సమోపాంత ప్రయోజన సూత్రం ప్రకారం వినియోగదారుని ఆదాయం ఎలా ఉంటుంది?

జ. పరిమిత ఆదాయం(పరిమితంగా)


36. ఓ వినియోగ దారుడు తనవద్ద ఉన్న ద్రవ్యాన్ని వివిధ వస్తువులపై ఏ ప్రయోజనాలు సమానమయ్యే వరకు ప్రతిస్థాపన చేస్తాడు?

జ. ఉపాంత ప్రయోజనాలు

37. $\frac{MU_x}{P_A} = \frac{MU_B}{P_B}$ లో P_A అంటే?

జ. A వస్తువు ధర

38. కింది పట్టికలోని MUC రేఖ దేని గురించి తెలుపుతుంది?



జ. ఉపాంత ప్రయోజనం

39. $\frac{\text{X వస్తువు ఉపాంత ప్రయోజనం}}{\text{X వస్తువు ధర}} = \frac{\text{Y వస్తువు ఉపాంత ప్రయోజనం}}{\text{Y వస్తువు ధర}}$ అనే నిబంధన ఏ స్థితిని నిర్ణయించడానికి తోడ్పడుతుంది?

జ. వినియోగదారుని సమతౌల్యస్థితి

40. సమతౌల్యం అంటే?

జ. ఓ నిశ్చలస్థితి

41. సమోపాంత ప్రయోజన సూత్రం ప్రకారం వినియోగదారుని ఆశయం ?

జ. గరిష్ట ప్రయోజనం

42. వినియోగ దారుడు ఏ వస్తువులను ప్రతిస్థాపన చేస్తాడు?

జ. ఎక్కువ ప్రయోజనం ఇచ్చే వస్తువులు

43. సమోపాంత ప్రయోజన సూత్రం ఏ సిద్ధాంతంలో ఉపయోగపడుతుంది?

జ. ఉత్పత్తి సిద్ధాంతం

44. వినిమయం ఏ సూత్రం మీద ఆధారపడి ఉంటుంది?

జ. సమోపాంత ప్రయోజన సూత్రం

45. వివిధ ఉత్పత్తి కారకాలకు వాటి ప్రతిఫలాలను పంపిణీ చేయడాన్ని వివరించే ఉపాంత ఉత్పాదకత సిద్ధాంతానికి ఏ సూత్రం ప్రాతిపదిక?

జ. సమోపాంత ప్రయోజన సూత్రం

46. ప్రభుత్వం వివిధ కార్యక్రమాలపై ఖర్చు చేసేటప్పుడు ఏది గరిష్టంగా ఉండాలని భావిస్తుంది?

జ. సమాజ ప్రయోజనం

47. పన్నుల విధానానికి ఏ సూత్రం సహాయపడుతుంది?

జ. సమోపాంత ప్రయోజన సూత్రం

48. ఓ వ్యక్తి తన కాలాన్ని పని, విశ్రాంతి మధ్య కేటాయించడంలో విశ్లేషణకు తోడ్పడే సూత్రం?

జ. సమోపాంత ప్రయోజన సూత్రం

49. సమోపాంత ప్రయోజన సూత్రం దేనికి ఆధారంగా చెప్పొచ్చు?

జ. వినియోగ దారుని వ్యయం

50. ఆర్థిక జీవనంలో ఏ సూత్రాన్ని అనేక విధాలుగా అనువర్తిస్తారు?

జ. సమోపాంత ప్రయోజన సూత్రం